


# 'పారసైట్'

రావులపాటి పీతాంబర్‌రావ్ &
మాపాటి. సంపత్కుమారాచార్య

"బాబూ! పైసా దానం చెయ్యరూ!" దీనంగా చేయిసాచి అర్థిస్తున్నాడు ఒకపసివాడు.

తైల సంస్కారం లేని జుట్టు, చిరిగిపోయిన మాసిపోయిన గుడ్డలు, కాంతివిహీనమైన ముఖం, అసహ్యం పుట్టించేలా మురికితో నిండుకునివున్న చేతులు......

ఏదేకంగా తనవైపుచూస్తూన్న శివానందాన్ని ఆశగాచూస్తూ 'బాబూ! ఒక పైసాయియ్యవూ!' అడిగాడు ఆ పిల్లవాడు.

'ఛో...' కసురుకున్నాడు శివానందం ఆపిల్లవాడిపై ప్రసరించిన చూపులను త్రిప్పుకుంటూ.

"బాబూ! ఆకలయి తున్నాది బాబూ! నిన్నటి నుంచి బువ్వలేదు. కడుపుమండి పోతున్నాది. కడుపుల మంట కానరానిది, ఆకలిమంట ఓపలేనిది, పైసావుంటె దానం చెయ్యి. పున్నెం అంతానీదే సుమ్మీ" అంటూ ఎవరో నేర్పిన మాటలను పాటగా పాడుతూ శివానందం కాళ్ళు గట్టిగా పట్టుకున్నాడు.

దాంతో శివానందానికి వళ్ళుమండింది. భా

వీడికి తనంజోత్స్యంలేదు. చుట్టూ ఓసారిమానేడు. అక్కడున్నవాళ్ళంతా తనను ఆపసివాడిని కలిపి చూస్తున్నట్లు అనిపించింది కట్టుకున్న ఖరీదైన టెర్లిన్ గుడ్డల్లో గుప్తంగా దాచిన 'ప్రెస్టేజ్' గుర్తుకు వచ్చింది అపిల్లవాడు ముట్టుకోవడంతో తనబూటుదగ్గిర మాటుగుడ్డ మయిల పడిందని పించిందేమో అసహ్యంగా కాళ్ళదగ్గరవున్న ఆ పసివాడిని ఓ తన్ను తన్నాడు శివానందం.

దాంతో గిలగిలా తన్నుకుంటూ నోట్లో గుడ్డ కుక్కుని ఏడుస్తున్నాడా పసివాడు. వాడికి ఎవరు న్నారు, అమ్మా లేదు, ఓదార్చేవాళ్ళు లేరు అందుకే ఓపిక వున్నంతసేపు ఏడ్చి కళ్ళనీళ్ళు తుడుచుకుని ఆశతో మళ్ళీ చేయిసాచి అందరినీ దీనంగా అర్థించడం ప్రారంభించాడు

చూడండి! వీళ్ళు రోగ్స్! వీళ్ళకు మరే పనిలేదు. వీళ్ళకు యిదో వృత్తి అయింది యీ దేశంలో యీ బిచ్చగాళ్ళను సమూలంగా నాశనం చెయ్యకపోతే సమాజం పూర్తిగా చెడిపోతుంది. వీడు వేలెడంతలేడు. వీడూ అదే వరుస. బ్రూట్స్ వీళ్ళను బజార్లల్లో పందుల్లా కాల్చి పారేయాలి అప్పుడే యీ 'సోషల్ పారసైట్స్' సమూలంగా నాశనం అవుతారు. అంతదాకా యీ దేశానికి ముక్తి లేదు" యిలా అక్కడున్న వారితో పెద్ద నాయకుడిలా ఉపన్యాసం దంచుతున్న శివానందం తను ఎక్కవలసినబస్సు వచ్చేవరకు హడావుడిగ పై సర్దుకుంటూ ఎక్కి కూర్చున్నాడు. బస్సు కదిలింది.

* * *

కండక్టరు టికెట్స్ యిచ్చుకుంటూ శివానందం దగ్గరకు వచ్చాడు. శివానందం ఖోజాగా జేబులో వున్న పర్సును తీయబోయాడు! అంతే...అప్పటి దాకావున్న ఖోజంతా పోయింది. నుదిటినిండా చెమట బిందువులుగమ్మాయి అదుర్దాగా లేచి క్రిందా మీదా వెతకసాగాడు.

"ఏమిటండీ వెతుకుతారు" అడిగాడు కండక్టరు.

"నా పర్సు పోయిందండీ" ఏడుపే తక్కువన్నట్లుగా ఆ మాటలు వచ్చాయి.

అందరికళ్ళూ శివానందంపై పుతిరిగి విచిత్రంగా చూడసాగేయి.

'ఎక్కడపోతాయి? సరిగ్గామాడండి' అన్నాడు కండక్టరు.

పిచ్చివాడిలా జేబులన్నీ మరోమారు పిండుకుని "లేదండీ పోయింది అందులో పదివందలనోట్లున్నాయి" దీనంగా కండక్టరువైపుచూశాడు.

అయితే నన్నేంచెయ్యమంటారు. యింతజనంలో జేబులో డబ్బుపెట్టుకుని త్రోసుకుంటూ ఎక్కకపోతే ఏం? అవి డబ్బివ్వండి' చెయిసాచాడు కండక్టరు.

శివానందానికి కళ్ళు బైర్లుకమ్మాయి, తనదగ్గర యిక డబ్బేమిలేదు టిక్కెట్టుకుఎలా? యిలా ఆలోచిస్తూ నిల్చున్నాడు.

'ఏమిటండీ అలాచూస్తారు! యిస్తారా? దిగుతారా? గద్దిస్తూ బస్సు ఆపించాడు కండక్టరు.

దీనంగా బస్సులోని వాళ్ళందరివీ ఓసారి చూశాడు. అందరికళ్ళూ తనను పరిహసిస్తున్నట్లు అనిపించింది, అవమానం అనిపించింది. చరచర

బస్సుదిగాడు శివానందం.

బుర్రుమని దుమ్ము లేపుకుంటూ వెళ్ళిపోయింది బస్సు.

* * *

ఎలా ! తనదగ్గర డబ్బులేదు, యింటికి వెళ్ళటం ఎలా ? యిదేప్రశ్న శివానందాన్ని వేధిస్తోంది. ఆలోచిస్తూ అడుగులు వేస్తున్నాడు శివానందం. దూరంగా ఎవరో వస్తున్నాడు...అదే.. రామం,. తన మిత్రుడు, శివానందానికి సంతోషముంచుకు వచ్చింది. యింతటి కష్టసమయంలో క్రొత్తచోట తన చిన్ననాటి మిత్రుడు కనిపించడం అదృష్టం కాదా! యిలా అనుకుంటుండగానే రామం దగ్గరకు రానేవచ్చాడు.

"ఓ! శివం! నువ్వా ఏమిటి సంగతులు? ఏం పనిమీద వచ్చావు? ఎక్కడకు వెళుతున్నావు?' యిలా ప్రశ్నమీద ప్రశ్న కురిపించాడు రామం.

వీటన్నిటికీ క్లుప్తంగా సమాధానాలు చెప్పాడు శివానందం.

రామం ఏమేమిటో చెబుతూ నడుస్తున్నాడు శివానందం మెదడు పదే పదే ఆలోచిస్తూంది "రామాన్ని డబ్బు అడగటం ఎలా" అన్నది ఒక్కటే.

'వరే! వస్తారా!" అంటూ పోతోతున్నాడు రామం. యిక ఆగలేకపోయాడు శివానందం. "ఒరే! రామం" పిలిచాడు.

"ఏమిట్రా" చూశాడు రామం.

"ఏం లేదు ఓ పది రూపాయలుంటే..."వాక్యం పూర్తిచేయకముందే రామం ముఖం ముడుచుకు పోయింది. అప్పటిదాకావున్న ఆప్యాయతా, ప్రేమా అంతరించాయి. అదోలా ముఖం పెట్టి,

"సారీ...నా దగ్గర అదనంగా డబ్బేమీలేదు" అనేసి నెమ్మదిగా జారుకున్నాడు రామం.

తలగొట్టేసినట్లు ఫీలయ్యాడు... శివానందం మనసంతా గజిబిజిగా అయింది... బస్‌స్టాప్‌లో జరిగిన సంఘటన, తన వాగుడూ, గుర్తుకువచ్చాయి

ఛా!... తను ఎన్నినీతులు పలికాడు, ఎంత నీచంగా మాట్లాడాడూ!... బిచ్చగాళ్ళంతా 'సొసైటీపై పారసైట్స్' అనేవాళ్ళందరినీ బజారుల్లో పందుల్లా కాల్చిచంపాలనీ వాగాడు. తను యిప్పుడు చేసిందేమిటి రామున్ని బిచ్చం అడిగాడు.. తను నోవల్ పారసైట్ కాదూ? తనను మాత్రం బజారులో నిలబెట్టి కాల్చి పారెయ్యొద్దూ...? ఛా! యీ నోటికి బుద్ధిలేదు. అంటూ తనను తానే తిట్టుకున్నాడు శివానందం.

కడుపులో పేగులు అరుస్తున్నాయి. ఆకలవుతోంది, జేబులు వెతుక్కున్నాడు. అయిదు పైసల బిళ్ళ... ఏమొస్తుంది దాంతో... ఆకలిబాధ ఎలాంటిదో మొట్టమొదటిసారిగా అనుభవానికి వచ్చింది శివానందానికి.

ఏడుపొచ్చినంత పనయింది, నెమ్మదిగా అడుగులువేస్తూ బస్‌స్టాప్ దగ్గరకు వచ్చాడు. బస్‌స్టాప్ బిచ్చగాళ్ళ కేకతోటి, ప్రయాణీకులతోటీ రద్దీగా హడావుడిగావుంది.

బాబూ! పైసా యివ్వవూ! అంటూ శివానందం దగ్గర చేయి చాచాడు ఓ ముసలతను.

అతనివైపు తేరి పారచూశాడు శివానందం. అతనికి అరవయి ఏళ్ళు పైనే వుంటాయి. పేదరికానికి వారసుల్లాగా బయటికి కనిపిస్తున్నాయి ఎముకలు. శిథిలమైన మానవత్వపు ఛాయలు అతనిముఖంలో కనిపిస్తున్నాయి.

అతని చేతిలో తనదగ్గరవున్న అయిదు పైసల బిళ్ళ ఉంచాడు శివానందం, అతనిలో అవ్యక్తం లేని మనశ్శాంతి గోచరించింది." చల్లగ వర్ధిల్లు బాబూ' అంటు నిండుమనసుతో దీవించి మరొకర్ని యాచించడానికి వెళ్ళిపోయాడు ఆ ముసలతను.

బస్‌స్టాప్‌లోకి వచ్చాడు శివానందం. సిగరెట్ త్రాగాలని పించింది. జేబులు వెతుక్కుంటే నలిగిపోయిన ఓ సిగరెట్ కనిపించింది. తీసి నోట్లో ఉంచుకుని అగ్గిపెట్టెకై ప్రక్క వ్యక్తిని అడిగాడు అతను తీసియిస్తూ క్రితంవరకూ బ్రహ్మాండమైన ఉపన్యాసం దంచారే. మరి సిగరెట్ కొనుక్కోగలవారు. అగ్గిపెట్టె బిచ్చం అడుక్కోవటం ఎందుకు" ఆదోలా చూస్తూ గొణిగాడా వ్యక్తి.

చెప్పుచ్చుకు కొట్టినట్టుఫీలయ్యాడు శివానందం. తన అదృష్టాన్ని వెతుక్కుంటున్నట్లు తను బసు ఎక్కినచోట వెతుకుతున్నాడు పిచ్చిగా శివానందం.

బాబూ! ఏమిటి వెతుకు తుండారు. ఎవరిదో గొంతు వినిపించడంతో తలెత్తి చూశాడు శివానందం దిగ్భ్రాంతి చెందాడు అతను ఒక గంట క్రితం తను నిర్దాక్షిణ్యంగా తన్నిన కుర్రాడు.

"నా పర్సు పోయింది" గొణిగాడు.

యిదేనా బాబూ, అంటూ ఓ పర్సు చూపించాడు పసివాడు

ఆత్రంగా తలెత్తి చూశాడు శివానందం సంతోషానికి మేరలేదు. అదే తనపర్సు... దొరికింది .. గబుక్కున అతని చేతిలోంచి గుంజుకున్నాడు. శివానందం, లెక్కెట్టుకున్నాడు. నోట్లన్నీ సరిగ్గా వున్నాయి

యిందాకమీరు బస్ ఎక్కేటప్పుడు పడిపోయింది. అంటున్నాడా పసివాడు.

తలెత్తి ఆ పిల్లవాడి కళ్ళల్లోకి తొంగిచూశాడు. వాడు పసివాడు. వాడిలో కళ్ళలో నిర్మలత్వం వుంది. వాడు పరిపూర్ణ మానవత్వాన్ని ఆకళింపు చేసుకున్న మనిషి.... యిలా ఆలోచనలనుంచి తేరుకుని ఆ పిల్లవాడికి "యిందా" అంటూ ఓ పది యివ్వ చూపాడు.

"వద్దుబాబూ ! పది రూపాయలు వద్దు! పైసా చాలు...అంత డబ్బు నా దగ్గర వుంటే దొంగతనం చేసేనని కొడతారు...' చెబుతున్నాడా పసివాడు.

శివానందం ఆలోచించలేకపోయాడు. వీడే నిజమైన మనిషి ! వీడు అల్పసంతోషి ... తను మనిషికాదు, తనలో మానవత్వం మచ్చుకైనాలేదు. తను పారసైట్...తనను బజారులో నిలబెట్టి కాల్చి పారేయాలి

తెల్లటి ఖరీదైన గుడ్డల మాటున మలినం మలినపు గుడ్డల మాటున మహా పవిత్రత ... హే భగవాన్ ఈ సృష్టి నీది...అనుకుంటూ అతని చేతిలో ఓ పది రూపాయలు నోటు కుక్కి చరచర నడచి క్షణంలో కనుమరుగైపోయాడు శివానందం.



# పంతులు పార్వతిరావు

[20 వ పేజీ తరువాయి]

ఆశ్చర్యంగా అడిగాడు.

అవును నాన్న ! ఎక్కడికి కెళ్ళారో తెలియదన్నాను. కొద్దిసేపటి తర్వాత, మన వీధిలో ఉన్న కొందరువచ్చి, అమ్మకు చెప్పారు. "మీరు దొంగతనం చేశారని.అందుకని మిమ్ములను జైలుకు తీసుకెళ్ళారని. అందుకే అక్కడ ఇక ఆగలేక. మీ దగ్గరకు వచ్చేశాను నాన్న.

బాబు ! అని అరిచాడు పంతులు పార్వతిరావు బాబు, నే దొంగతనం చేయలేదురా. ఎవరో చేసిన దొంగతనం నాపైన పడిందిరా. నేను దొంగగా మారి పోయానని,మీ అమ్మ కుమిలిపోయి ఉంటుందిరా ! త్వరగా ఇంటికి పరుగెత్తరా. అమ్మతో నిజంచెప్పు తను నేరస్థుడను కానని, విధి తనపై వక్రించడంవల్ల ఆ నేరం తనపైకొచ్చిందని, తనెలా పట్టుబడింది వాడికిచెప్పి పంపాడు.

బాబు పరుగెత్తుతూ వచ్చాడు, అమ్మా! అమ్మా అంటూ ఏదో చెప్పాలని అమ్మదగ్గరకు వచ్చాడు. కాని ఆమె ఎంతకూ మాట్లాడకపోవడంతో బిక్కమొహంవేసి అలాగే నిలబడ్డాడు.

న్యాయం, నీతి, సత్యం, సమానత్వం, సహోదరత్వం, సహాయ దృక్పథం లేని ఈ మానవ లోకంపై ఏవగింపుతో. తుదకు భర్త కూడా నైతికంగా దిగజారిపోయాడన్న బాధతో తన ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణమైన లోకమేదో వెతుక్కొంటూ బయలుదేరిందా ఆదర్శమహిళ. శాశ్వతంగా మానవలోకానికి వీడ్కోలు చెప్పిందా 'దేవత."

★